ప్రజాశక్తి

సోమవారం 1 డిసెంబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

మానవతామూర్తి, భాషావేత్త గురజాడ

- ఆయన పేరిట సాంస్కృతిక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి
- ప్రముఖ రచయిత, రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అని గొప్ప సందేశం ఇచ్చినటువంటి మానవతామూర్తి, ప్రజల భాష కోసం పోరాడినటువంటి గొప్ప భాషావేత్త గురజాడ అని ప్రముఖ రచయిత, రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి అన్నారు. గురజాడ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యాన సంఘ సంస్కర్త, మహాకవి గురజాడ అప్పారావు వర్ధంతి సభ ఆదివారం విశాఖ డాబాగార్డెన్స్‌లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరిగింది. దీనికి వేదిక కార్యదర్శి దండు నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ తెలుగుజాతి మహా కవి గురజాడ అని కొనియాడారు. ఆయన 110వ వర్ధంతి కార్యక్రమాన్ని బాల బాలికల సాంస్కృతిక కార్యక్రమాల మధ్య నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. గురజాడను తలుచుకోవడం ప్రతి తెలుగు వ్యక్తి, సాహిత్య అభిమాని బాధ్యత అని తెలిపారు. గురజాడ తన సాహిత్యంతో సమాజ పోకడలను మార్చడానికి కృషి చేశారని గుర్తుచేశారు. 53వ ఏటనే మరణించినప్పటికీ 110 ఏళ్లుగా అతనిని తెలుగు ప్రజలు గుర్తుంచుకోవడం మిగతా 2లో..

మాట్లాడుతున్న తెలకపల్లి రవి

కళారూపాలతో ఆకట్టుకున్న విద్యార్థులు

పారిశ్రామిక విస్తరణకు మార్గం సుగమం

- పరిశ్రమలకు 21 రోజుల్లో సింగిల్ డెస్క్ పోర్టల్‌లో అనుమతులు
- వి సెజ్, మెడ్‌టెక్ జోన్, వైజాగ్ స్టీల్‌ప్లాంట్ నుంచి భారీ ఎగుమతులు
- 2027కు మధురవాడ, రుషికొండ డేటా సెంటర్లతో 75 వేల ఉద్యోగావకాశాలు
- 'ప్రజాశక్తి'తో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆదిశేషు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'విశాఖలో ఐటి, పారిశ్రామిక సంస్థలు, అదాని, గూగుల్ డేటా సెంటర్లు రూ.లక్షల కోట్లతో రాబోతున్న రీత్యా పారిశ్రామిక ప్రగతి విస్తరించనుంది. 2023లోనే సుమారు రూ.20 వేల కోట్ల పెట్టుబడులు ఐటి, ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్ రంగంలో ఇక్కడకు వచ్చాయి. 2027 నాటికి మధురవాడ, రుషికొండ ఐటి, డేటా సెంటర్లలో 75 వేల మేరకు ఉద్యోగావకాశాలు రాబోతున్నాయి. పరిశ్రమలకు 21 రోజుల్లోపే సింగిల్ డెస్క్ పోర్టల్ క్లియరెన్స్‌లు ఇవ్వనున్నాం. దీంతో విశాఖ పారిశ్రామికశక్తి విస్తరణకు మార్గం సుగమం అయినట్టే' అని విశాఖపట్నం జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆదిశేషు వెల్లడించారు. 5 నుంచి 8 లక్షల మందికిపైగా శ్రామికవర్గం నిరంతరం విశాఖ కేంద్రంగా పనిచేస్తూనే ఉన్నారన్నారు. తనను కలిసిన 'ప్రజాశక్తి'కి పలు విషయాలు వెల్లడించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

జిల్లాలో ఏ పరిశ్రమల విస్తరణకు అవకాశం ఉంది ?

విశాఖను దేశంలోనే ఆర్థిక రంగంలో ముందుంచేందుకు పలు సంస్థలు ఇక్కడ ఇప్పటికే స్థాపించబడ్డాయి. ఐటి, ఫార్మాస్యూటికల్స్, మెడ్ టెక్ వంటి పరిశ్రమలకు లాజిస్టిక్స్ కేంద్రంగా విశాఖ ఉంది. పోర్టు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రోడ్డు కనెక్టివిటీ, రైలు కనెక్టివిటీ విశాఖ పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతూ వస్తున్నాయి. ప్రభుత్వ రంగ ఆర్ఐఎన్ఎల్ (స్టీల్‌ప్లాంట్) 7.3 మిలియన్ టన్నుల ప్రగతి దిశలో ఉంది. హెచ్‌పిసిఎల్, హిందుస్థాన్ షిప్‌యార్డు, భెల్, ఫ్యాబ్రికేసన్ ఇంజినీరింగ్ సంస్థల్లో స్థానికులకు మిగతా 2లో..

కూటమి పాలనలో / సంక్షోభంలో వ్యవసాయం : బొత్స

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్‌లో రైతులు, రైతు కూలీల పరిస్థితి అత్యంత దుర్భరంగా మారిందని, వ్యవసాయ రంగం సంక్షోభంలోకి వెళ్లిందని శాసన మండలి విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శించారు. ఆదివారం ఉదయం విశాఖ బీచ్ రోడ్డులోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో సాగు రంగం తీవ్ర ఇబ్బందుల్లోకి వెళ్లిందన్నారు. ఒక్క పంటకూ ప్రభుత్వం కనీస గిట్టుబాటు ధర కల్పించలేదన్నారు. రైతులకు బస్తా యూరియా ఇవ్వలేని చేతకానితనంలో కూటమి ప్రభుత్వం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ సంస్థలకు మాత్రం ఎకరా భూమిని రూ.1, రూ.100కే కేటాయిస్తూ దోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు. గత ప్రభుత్వ పథకాలకు పేర్లు మార్చడం తప్ప ఈ ప్రభుత్వం కొత్తగా చేసిందేమీలేదన్న ఆయన గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమాన్ని మిగతా 2లో..

5 నుంచి జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 5 నుంచి 15 వరకు విశాఖపట్నంలో 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ నిర్వహణకు ఏర్పాట్లు సాగుతున్నాయి. రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా దీని బాధ్యతలు చూస్తోంది. పోటీల నిర్వహణకు విశాఖను ఎంపిక చేస్తూ ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చింది. ఈ విషయాన్ని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జాన్ గ్వాలియట్ మీడియాకు తెలిపారు. ఈ క్రమంలోనే నగరంలో ఈ పోటీలను నిర్వహించడానికి ఎంపిక చేసిన ప్రదేశాలను ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గ్వాలియట్, శాప్ అబ్జర్వర్, స్కేటింగ్ కోచ్ పి.థామస్ పరిశీలించారు. విఎంఆర్‌డిఎ పార్కు (ఉడా పార్కు), శివాజీ పార్కు, కైలాసగిరి, బోయపాలెం ప్రాంతాలలో ఈ పోటీలను నిర్వహించనున్నట్టు తెలిపారు.

13న 'ఎవడి సినిమాకి వాడే హీరో' విడుదల

ప్రజాశక్తి - విశాఖ కల్చరల్ : ఎవడి సినిమాకి వాడే హీరో టైటిల్‌తో విశాఖలో ఉత్తరాంధ్ర కళాకారులచే నిర్మించిన చిత్రం ఈ నెల 13న ప్రపంచ వ్యాప్తంగా వివిధ థియేటర్లలో విడుదల కానున్నట్లు చిత్ర నిర్మాణ ప్రముఖులు తెలిపారు. అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో పైడా విద్యా సంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్, నిర్మాత, దర్శకుడు పి.వి.భాస్కరరావు, ప్రొడ్యూసర్ దుగ్గివలస దివాకర్, సామాజిక విశ్లేషకులు సన్ మూర్తి చిత్ర బృందంతో కలిసి ఆవిష్కరించారు. పైడా కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పైడా కృష్ణప్రసాద్, భాస్కరరావు తదితరులు

సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విశాఖ వాసులకు దశాబ్దాలుగా పరిచయం ఉన్న పివి భాస్కరరావు సారధ్యంలో ఈ చిత్ర నిర్మాణం జరగడం, స్థానిక కళాకారులకు అందులో అవకాశం కల్పించడం అభినందనీయమని అన్నారు. నవ్యాపేశంలో నటీనటులు మల్లిక, జానీ మాస్టర్, బుజ్జి, వీరేష్, రచయితలు సనరా వంశీ, సత్తివాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా మురళి వ్యవహరించారు.

ఘనంగా రూబీ 40 వసంతాల వేడుక

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : శ్రీ వీరబ్రహ్మేంద్ర దేశీయ విశ్వ బ్రాహ్మణ అసోసియేషన్ 40 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా రూబీ వార్షికోత్సవాన్ని విశాఖపట్నంలో ఘనంగా నిర్వహించారు. సంఘ సేవకులు, డాక్టర్ కొండపి నాగేశ్వరరావు 1985లో శాకాహారుల కోసం ఈ సంస్థను స్థాపించారని గుర్తుచేసుకున్నారు. ఈ ఉత్సవంలో ముఖ్య భాగంగా వ్యవస్థాపకుల కుమారుడు గణేష్ బాబు సంకలనం చేసిన విశ్వకర్మ వేద విజ్ఞానాన్ని ఆవిష్కరించారు. సభకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య

కార్యక్రమంలో పాల్గొన్న గణేష్ తదితరులు

త్రిమూర్తుల గౌరీ శంకర్ అధ్యక్షత వహించారు. అనంతరం గణేష్ బాబు చేతుల మీదుగా 40 మంది ప్రముఖులను ఘనంగా సన్మానించారు.

10 వేల మందికి చీరలు, దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - విశాఖ కల్చరల్ : సంఘ సేవకులు, జనసేన 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. నేరెళ్ల కోనేరు జంక్షన్‌లో ఉన్న ఆయన నివాసం వద్ద కెఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10 వేల మందికి చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. నాగరాజు దాతృత్వానికి మారుపేరుగా నిలిచారని ఎమ్మెల్యే సి.హెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ కొనియాడారు. కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, కెఎన్ఆర్ ట్రస్ట్ డైరెక్టర్లు కందుల బద్రీనాథ్, కేదార్నాథ్, పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

చంద్రశేఖరరెడ్డికి ఘన సత్కారం

ప్రజాశక్తి -సీతేరు: ఉద్యోగ విరమణ చేసిన ఏపి జెన్‌కో ఎస్ఇ (సివిల్) చంద్రశేఖర్‌రెడ్డి దంపతులను ఆదివారం ఘనంగా సత్కరించారు చంద్రశేఖర్ రెడ్డి దంపతులను ఇంటి నుంచి సన్మాన సభ వేదిక వద్దకు దారిపొడుగునా పూలు చల్లుతూ, బాణసంచా పేలుళ్ల మధ్య స్వాగతించగా, ఏపి జెన్‌కో విద్యుత్ సౌధ చీఫ్ ఇంజనీర్ సివిల్ రవీందర్‌రెడ్డి, ఎస్ఇ శ్రీనివాసరెడ్డి, ఇఇ సివిల్ రత్నకుమార్ దుశ్శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సిఇ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ పంపు స్టోరేజ్ ప్రాజెక్టుకు ప్రారంభదశ నుంచి ప్రస్తుతం వరకు ముఖ్యంగా పర్యావరణ అనుమతులు రావటానికి చంద్రశేఖరరెడ్డి ఎనలేని కృషి చేశారన్నారు.

విశాఖలో 100 రోబోటిక్ ఆంకో సర్జరీలు

మెడికవర్ హాస్పిటల్స్ ఘనత

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నంలోని మెడికవర్ హాస్పిటల్స్ అత్యంత క్లిష్టమైన 100 రోబోటిక్ క్యాన్సర్ సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. అత్యాధునిక సాంకేతికతతో కూడిన, అధిక కచ్చితత్వంతో కూడిన కేన్సర్ సంరక్షణను స్థానికంగా అందించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని చీఫ్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ వి.కార్తీక్ చంద్ర తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం వెంకోజీపాలెం మెడికవర్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పలు వివరాలు వెల్లడించారు. ఇప్పటి వరకు గడిచిన ఏడాదిలో 396 రోబోటిక్ సర్జరీలు జరిగాయని, అందులో 100 రోబోటిక్ ఆంకో సర్జరీలు చేపట్టామని అన్నారు. కార్యక్రమంలో యూరాలజిస్ట్ డాక్టర్ చోడిశెట్టి సుబ్బారావు, మెడికవర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్, గైనకాలజిస్ట్ డాక్టర్ కిరణ్మయి గొట్టిపు, డాక్టర్ కార్తీక్ చంద్ర, డాక్టర్ స్వర్ణ, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

మానవతామూర్తి, భాషావేత్త గురజాడ

చాలా గొప్ప విషయమని, దానికి ఆయన సృష్టించినటువంటి సాహిత్యమే కారణమని అన్నారు. విజయనగరంలో గురజాడ నివసించినటువంటి గృహాన్ని ప్రభుత్వం స్వాధీన పరుచుకున్నప్పటికీ దాని నిర్వహణ సక్రమంగా లేదని అన్నారు. గురజాడ ఆలోచనలకు కేంద్రంగా దానిని ఒక మ్యూజియంగా మార్చాల్సిన అవసరముందన్నారు. గురజాడ పేరు మీద ఒక సాంస్కృతిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, దానికి ఉత్తరాంధ్రలో ఉన్నటువంటి కళా సాంస్కృతిక సంఘాలు, జానపద కళాకారుల సంఘాలన్నీ ఒక తాటిపైకి వచ్చి ప్రయత్నం చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన అధికారిక ఉత్సవాలలో గురజాడ వర్ధంతి, జయంతి లేకపోవడం శోచనీయమన్నారు. అధికారిక ఉత్సవాల జాబితాలో చేర్చి ఆయనను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గురజాడ వర్ధంతి సందర్భంగా పలు సాంస్కృతిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జానపద నృత్య కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం బాధ్యులు వి.ఎస్.పద్మనాభరాజు, విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల బాధ్యులు జి.ఎస్.రాజేశ్వరరావు, ప్రముఖ రంగస్థల దర్శకులు బొట్టా వేణుగోపాలరావు, నాగా ఎడిటింగ్ స్టూడియో ఫౌండర్ నాగ చైతన్య, గురజాడ సాంస్కృతిక వేదిక అధ్యక్షులు పి.వి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక విస్తరణకు మార్గం సుగమం

ఎంతో కొంత ఉపాధి లభిస్తూనే ఉంది. మెడ్‌టెక్ జోన్ ఈ కాలంలో బాగా విస్తరించింది. మెడికల్ డివైజెస్ ఎగుమతులు అవుతున్నాయి. కీలకమైన వి.ఎస్ఇజెడ్ నుంచి పలు ఉత్పత్తులు దేశ, విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. రూ.వేల కోట్ల టర్నోవర్ లభిస్తోంది. విశాఖ పోర్టు, గంగవరం పోర్టు నుంచి కార్గో హేండ్లింగ్ 120 ఎంఎంటి ఏటా సాగుతోంది. ఆనందపురంలో నూతన లాజిస్టిక్ పార్క్‌ల అభివృద్ధిని విస్తరిస్తున్నాం. ఎపిఐఐసి పలు బహుళ తరహా పారిశ్రామిక పార్కులను గాజువాక, పెదగంట్యాడ, కంచరపాలెం, గంభీరం, గుర్రంపాలెంలలో ఏర్పాటు చేసింది. ఎంఎస్ఎంఇల అభివృద్ధికి ముఖ్యంగా ఫ్యాబ్రికేషన్, ఫుడ్ ప్రోసెసింగ్, ఎలక్ట్రికల్ గూడ్స్ ఇక్కడ తయారు చేయబడతాయి.

నీరు, ఇతర మౌలిక వసతులు ఎలా కల్పిస్తారు?

నీటిని ఏలేరు రిజర్వాయర్ నుంచి తీసుకుంటాం. పరిశ్రమలకు ప్రస్తుతం నీటి కొరత లేదు. రెన్యువబుల్ ఎనర్జీ పవర్ ఇంటిగ్రేషన్ కోసం ప్రభుత్వం కృషిచేస్తోంది. పారిశ్రామిక క్లస్టర్లను గ్రామీణ మండలాలకూ విస్తరించే ప్రణాళిక ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ వెహికల్స్ విస్తరణ కోసం సెమి కండక్టర్ కాంపోనెంట్ పరిశ్రమలను విశాఖలో ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రచిస్తోంది.

కాలుష్య సమస్యలను పరిశ్రమలు ఎలా అధిగమిస్తున్నాయి?

కొన్ని సవాళ్లున్నాయి. గాజువాక ప్రాంతంలో ప్రజల జీవనం, నివాస ప్రాంతాలు పెరిగాయి. పారిశ్రామిక జోన్‌లు లేదా కొత్త పరిశ్రమలతో కొన్ని ఇబ్బందులు లేకపోలేదు. అలాగే పరిశ్రమలకు భూ సేకరణ, పునరావాసం సమస్యలు కొత్త ప్రాంతాల్లో ఉన్నాయి. వాటన్నిటినీ అధిగమించాల్సి ఉంది.

విశాఖలో భారీ పరిశ్రమల్లో పరిస్థితి ఏమిటి ? కొత్తగా ఏమేమి రాబోతున్నాయి?

12 యూనిట్స్‌గా ప్రభుత్వ రంగ సంస్థలున్నాయి. ఆర్ఐఎన్ఎల్, ఐఒసిఎల్, హెచ్‌పిసిఎల్, వైజాగ్ పోర్టు, హెవీ ఇంజనీరింగ్ ఫ్యాబ్రికేషన్ వర్క్స్, బిహెచ్‌పివి, ఎల్‌పిజి పైప్‌లైన్, నేవల్ డాక్‌యార్డు, తదితరాలన్నీ ఉన్నాయి. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో కొంత అనిశ్చితి నెలకొంది. ఈ పరిస్థితిని అధిగమించాల్సి ఉంది. అదాని డేటా సెంటర్ విశాఖలో రూ.14634 కోట్లతో 24,990 మందికి ఉపాధి కల్పించే దిశగా 2030 నాటికి ప్రణాళిక ఇచ్చింది. రాగల కాలంలో ఈ ప్రాజెక్టు అమలు కానుంది. లూలూ గ్లోబల్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.1500 కోట్లతో విశాఖ బీచ్‌రోడ్డులో మాల్ పెట్టబోతుంది. ఎంఎస్ఎంఇలు విశాఖలో 33 వేలకు పైగా ఉన్నాయి. పెద్ద పరిశ్రమలు, సంస్థలు బలంగా నిలదొక్కుకుని ముందుకెళితేనే వీటన్నిటికీ మనుగడ. ఈ ఎంఎస్ఎంఇలు హెవీ స్ట్రక్చరల్ ఫ్యాబ్రికేషన్ ఉత్పత్తులు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్లాస్టిక్ ప్రొడక్ట్సు, మెడికల్ అండ్ అలైడ్ సర్వీసెస్, మాడ్యులర్ ఫర్నీచర్, కోల్డ్ స్టోరేజీలు, మెటీరియల్ టెస్టింగ్ లేబొరేటరీలు, ప్రింటింగ్ ప్రెస్‌లు, రెడీమేడ్ గార్మెంట్స్, నిర్మాణ రంగ సేవలు, ఆటోమొబైల్ ఇండస్ట్రీ, టివి, ఎసి, ఎలక్ట్రిక్ అప్లయెన్సెస్, ఇ - వెహికల్స్, చార్జింగ్ స్టేషన్స్, ట్రాన్స్‌పోర్ట్ రంగం, సేవలు, కన్సల్టెన్సీ సెంటర్స్‌గా ఉన్నాయి. ఇవి విస్తరించబోతున్నాయి.

కొత్త పరిశ్రమల స్థాపనలో పథకాలు, సబ్సిడీ ఏమైనా ఉంటాయా?

2025-26 ఆర్థిక సంవత్సరంలో 3274 దరఖాస్తులను పరిశ్రమల శాఖ స్వీకరించింది. వీటిలో 3193 ఆమోదం పొందాయి. త్వరలో పలు పరిశ్రమలు రాబోతున్నాయి. కొత్త వారికి ప్రోత్సాహకంగా ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం (పిఎంఇజిపి) కింద పథకాలను వర్తించే దిశగా అర్హులైన వారికి కోపరేటివ్ సొసైటీలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల నుంచి సహకారంలో భాగంగా 5-10శాతం ప్రాజెక్టు కాస్ట్‌లో పెట్టుబడి పెడితే సరిపోతుంది. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ 15-35 శాతం మొత్తం ప్రాజెక్టు వ్యయంలో ఇవ్వనుంది. మిగతా మొత్తాన్ని బ్యాంకుల నుంచి స్వీకరించవచ్చు.

సంక్షోభంలో వ్యవసాయం : బొత్స

పూర్తిగా గాలికొదిలేసిందని మండిపడ్డారు. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణ ఘనత ముమ్మాటికీ వైసిపిదేనన్నారు. వైఎస్ఆర్ హయాంలోనే ఎయిర్ పోర్టు ఆలోచనకు బీజం పడిందన్నారు. 2014-19 మధ్య కాలంలో కనీసం భూసేకరణ కూడా చంద్రబాబు చేయలేదని, జగన్ ప్రభుత్వ హయాంలోనే అన్ని అనుమతులతో విమానాశ్రయ నిర్మాణ పనులు ప్రారంభించామని స్పష్టం చేశారు. తాను చెప్పింది తప్పయితే తలదించుకుంటానని బొత్స సవాల్ విసిరారు. రాజ్యాంగ దినోత్సవం రోజున మండలి విపక్ష నేతకు సైతం ఆహ్వానం ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడిచిందని ఆక్షేపించారు. మీడియా సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు కె.కె.రాజు, శాసన మండలి సభ్యులు కుంభా రవిబాబు, మాజీ శాసన మండలి సభ్యులు సూర్యనారాయణ రాజు, పార్టీ నాయకులు మూగి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S. 694/2023

Between:
State Bank of India, SME Centre, Visakhapatnam, Rep. by its Manager ...Plaintiff
And
M/s. GALLVIN ELEVATORS & another ...Defendants

SUMMONS

To,
D-1: M/s. GALLVIN ELEVATORS, Rep. by its Prop. Mrs. Obeneni Hymavathi, W/o. Srinivas Obeneni, D.No.11-223/3, 2nd Floor, Main Road, Gopalapatnam, Visakhapatnam-27.
D-2: Smt. Obeneni Hymavathi, W/o. Srinivas Obeneni, Hindu, aged 35 years, Proprietrix of M/s. Gallvin Elevators, R/at D.No.11-241/1, Sri Sai Simhadri Residency-3, Virat Nagar Bus Stop, Prahladapuram, Gopalapatnam, Visakhapatnam-27.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **05-12-2025** for your appearance on that day **10:30 A.M.** you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, by order of court.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI, Advocate
Balaji Nagar, Siripuram, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM
E.P.101/2025 in I.A.582/2023 in O.S.41/2020

Between:
Adabala Rama Subrahmanyam ...D.Hr
And
Venturi Narayana Rao & 2 others .. J.Drs

NOTICE UNDER ORDER 21 RULE 22 OF CPC

To,
J.Dr-3:Sri Kammila Ranganayakulu, S/o. Satyanarayana, Hindu, aged 49 years, R/at D.No.49-26-2/1, Madhuranagar, Visakhapatnam - 530016.

Take notice that the above named D.Hr has instituted the above E.P against you for a sum of **Rs. 50,69,178-62ps** with interest and costs. You are hereby summoned to appear in the above Court in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the above E.P on **09-12-2025 at 10:30 A.M.** In default of your appearance on that day the E.P will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
S. SUDHEER REDDY, Advocate
Visakhapatnam, **Cell: 9848809742.**

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
I.A. 139/2025 IN A.R.B.O.P. 3/2025

Between:
Sri Sammangi Appa Rao . . . Petitioner / Appellant
And:
M/s Shriram Finance Ltd., Represented by GPA Holder, MVP Colony Branch, Visakhapatnam and 4 other . . . Respondents

NOTICE

To:
4th Respondent:
Pemmani Nagendra Prasad, S/o Veera Raju, Hindu, 59 years, D.No.50-50-11, BS Lay Out, Prince Guest House, Seethammadhara, P&T Colony, Visakhapatnam-530013.

Please take notice that the above-named Petitioner/ Appellant has instituted the above matter I.A. 139/2025 along with the above A.R.B.O.P.2/2025 against all of you and the same stands posted to **30-12-2025 at 10-30 A.M.** for your appearance, The Honorable Court ordered summons to 4th Respondent by way of paper publication on that day all of you are personally or through Advocate attend before the Honourable Court at 10-30 AM failing which that matter will be heard and determined in your absence exparte as per law.

J.V. PREMA SAI
Advocate, D. No. 29-44-8, S.B.I. Colony, Prakasharao Peta, Visakhapatnam- 530 020 (A.P.)

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
A.R.B.O.P. 3/2025

Between:
Sri Sammangi Appa Rao . . . Petitioner / Appellant
And:
M/s Shriram Finance Ltd., Represented by GPA Holder, MVP Colony Branch, Visakhapatnam and 4 other . . . Respondents

NOTICE

To:
4th Respondent:
Pemmani Nagendra Prasad, S/o Veera Raju, Hindu, 59 years, D.No.50-50-11, BS Lay Out, Prince Guest House, Seethammadhara, P&T Colony, Visakhapatnam-530013.

Please take notice that the Appellant named above has instituted the above matter A.R.B.O.P. 2/2025 against all of you and the same stands posted to 30-12-2025 at 10-30 A.M. for your appearance, The Honorable Court ordered summons to 4th Respondent by way of paper publication on that day all of you are personally or through Advocate attend before the Honourable Court at 10-30 AM failing which that matter will be heard and determined in your absence exparte as per law.

J.V. PREMA SAI
Advocate, D. No. 29-44-8, S.B.I. Colony, Prakasharao Peta, Visakhapatnam- 530 020 (A.P.)

తాత్కాలికమే అన్నారు.. శాశ్వతం చేసేశారు..

ముడసర్లోవ రిజర్వాయర్ సమీపంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులో చెత్త

- డంపింగ్ యార్డుతో ముడసర్లోవ రిజర్వాయర్‌కు పొంచి ఉన్న ముప్పు
- రహదారుల్లో కుప్పలు కుప్పలుగా భవన శిథిలాలు
- తరలించాలని స్థానికులు ఆవేదన
- పట్టించుకోని అధికారులు, రాజకీయ నాయకులు

ప్రజాశక్తి - ఆరిలోవ

తాత్కాలికంగానే అంటూ ముడసర్లోవ రిజర్వాయర్ సమీపంలో డంపింగ్ యార్డును జివిఎంసి ఏర్పాటుచేసింది. ఏళ్ల గడిచినా ఆ డంపింగ్ యార్డును మాత్రం తరలించలేదు. ఇక్కడే శాశ్వతంగా ఉంచేశారు. యార్డుకు సమాంతరంగా రిజర్వాయర్ వెనుక రహదారుల్లో పాత భవన శిథిలాలు, చెత్త కుప్పలు కుప్పలుగా డంపింగ్ చేస్తున్నారు. రహదారులకిరువైపులా పెద్ద కొండల్లా శిథిలాలు పేరుకు పోయి దర్శన మిస్తున్నాయి. ఇవన్నీ ముడసర్లోవ రిజర్వాయర్‌కు అతి సమీపంలోనే ఉన్నాయి. వీటి వల్ల ఎంతో మందికి తాగు నీటిని అందించే ముడసర్లోవ రిజర్వాయర్‌కు ముప్పు పొంచి ఉందని పర్యావరణ వేత్తలు, స్థానికులు అంటున్నారు. డంపింగ్ యార్డు ఏర్పాటు చేసిన మొదటలో స్థానికులు, స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ వేత్తలు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న టిడిపి గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు డంపింగ్ యార్డును తొలగించాలని ఆందోళన చేపట్టింది. ముడసర్లోవ రిజర్వాయర్‌కు అతి సమీపంలో అంటే వాటర్ క్యాచ్‌మెంట్ ఏరియాలో ఈ డంపింగ్ యార్డును ఏర్పాటు చేశారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి రోజు వారీ చెత్తను ముందుగా ఇక్కడకు తరలించి, ఇక్కడ నుంచి మారికవలసలో ఉన్న ప్రధాన డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా డంపింగ్ యార్డును ఇక్కడే కొనసాగిస్తున్నారు. చుట్టూ కొండలు, నిత్యం పచ్చదనంతో ఉండే ఈ ప్రాంతం డంపింగ్ యార్డుతో పూర్తిగా కలుషితం అయిపోయింది. పరిసరాలు కంపుకొడుతున్నాయి. అతి చేరువలో ఉన్న రామకృష్ణాపురం, శ్రీకృష్ణాపురం ప్రాంతాల ప్రజలు దుర్వాసన భరించలేక నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. డంపింగ్ యార్డుతో భూగర్భజలాలు కలుషితమై రిజర్వాయర్‌లో కలిసిపోతున్నాయి. నగర ప్రజల దాహార్తిని తీర్చే ముడసర్లోవ రిజర్వాయర్ నీరు కలుషితమై, ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారింది. రిజర్వాయర్ నీరు తాగితే ఎక్కడ తమ ఆరోగ్యాలు దెబ్బతింటాయోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. దీనిపై స్థానికులు, ప్రజా సంఘాలు, పర్యావరణ వేత్తలు హెచ్చరించినా అధికారులకు, అధికారంలో ఉన్న రాజకీయనాయకులకు కనువిప్పు కలగడంలేదు. ఇప్పటికైనా అధికారులు, రాజకీయనాయకులు స్పందించి డంపింగ్ యార్డును తరలించాలని, డంపింగ్ యార్డు రహదారుల్లో కొండల్లా పేరుకు పోయిన భవన శిథిలాలను, చెత్తను తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడాలని పర్యావరణ వేత్తలు, స్థానికులు కోరుకుంటున్నారు.

బ్రహ్మకుమారీ సేవా పీఠంలో ముత్తంశెట్టి

ప్రజాశక్తి -తగరపువలస : రాజాస్థాన్ మౌంట్ అబూలోని బ్రహ్మ కుమారీల సేవా పీఠాన్ని మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సతీసమేతంగా సందర్శించారు. ధ్యాన మందిరంలో కొంత సేపు పాల్గొన్నారు. అనంతరం బ్రహ్మ కుమారీస్ ముఖ్యులు మృత్యుంజయ్ బాయ్ సుదేష్ దీదీలను కలుసుకొని మాట్లాడారు.

పాట్నూరు కుమ్మరి వీధిలో చేరిన మురుగు నీరు

సిసి రోడ్డుపై మురుగు నీరు

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని పొట్నూరు గ్రామం కుమ్మరి వీధిలో సిసి రోడ్డుపై మురుగు నీరు నిల్వ ఉండటంతో కాలనీవాసులు పలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడినప్పుడే కాకుండా మిగతా రోజుల్లో కూడా నీరు నిల్వ చేరుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరువైపులా కాకపోయినా, కనీసం ఒకవైపు వైపు అయినా కాలువ నిర్మాణం చేసి ఉంటే వాడుక నీరు సీసీ రోడ్డుపైకి రాకుండా ఉంటుందని చెబుతున్నారు. పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందనలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వీధి లైట్లు నిరంతరమూ వెలుగుతూ ఉన్నాయని, పగటి పూట వాటిని ఆపే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై సర్పంచును వివరణ కోరగా గ్రామంలోని ఎబి స్విచ్ పనిచేయకపోవడం వల్ల వీధిలైట్లు ఆపడం లేదని, విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసినప్పటికీ ఇంతవరకు ఏర్పాటుచేయలేదని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - ఆరిలోవ : సాయిరాం కేటరింగ్ అధినేత, వి.జ్యూయలరీ మేనేజింగ్ పార్టనర్, తెలుగుదేశం నాయకులు కాకి గంగరాజు ఆధ్వర్యంలో ఆదివారం గాంధీనగర్‌లో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్, విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సారథ్యంలో నిర్వహించిన శిబిరాన్ని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. వార్డు పరిధి, వివిధ కాలనీల నుంచి వచ్చిన సుమారు 200 మంది రోగులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ, ఇప్పటికే ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న కాకి గంగరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కాకి శ్యామ్‌శ్రీ, డాక్టర్ నవీన్ స్యాండీ రోబర్ట్స్, డాక్టర్ భరత్, డాక్టర్ సాయి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు, టిడిపి వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, రాగతి అచ్యుతరావు, మూది అప్పారావు, జనసేన అధ్యక్షులు సారిపిల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

అనుబంధ సంఘాలే పార్టీకి పట్టుగొమ్మలు

సమావేశంలో మాట్లాడుతున్న మొల్లి అప్పారావు

ప్రజాశక్తి - ఆరిలోవ : పార్టీకి అనుబంధ సంఘాలే పట్టుగొమ్మలు అని వైసిపి తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు అన్నారు. 10వ వార్డు వైసిపి ప్రధాన కార్యదర్శి కంర్రెడ్డి కన్నబాబు నివాసంలో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో వార్డు అనుబంధ సంఘాల అధ్యక్షుల ప్రత్యేక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్లి అప్పారావు మాట్లాడుతూ, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఆయా కమిటీల్లో 8 మంది సభ్యులను పార్టీకి నిస్వార్థంగా నిలబడేవారిని నియమించుకోవాలని తెలిపారు. వార్డులో పార్టీకి అనుబంధ సంఘాలు బలంగా ఉండాలన్నారు. తూర్పు నియోజకవర్గ మున్సిపల్ విభాగం అధ్యక్షులు వైదా నారాయణరావు అనుబంధ సంఘ అధ్యక్షుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెఆర్. పాత్రుడు, ఎపి ఎడ్యుకేషన్ మాజీ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, పార్టీ జిల్లా కార్యదర్శి బోండా శ్రీను, వాలంటీర్ విభాగం అధ్యక్షులు మొల్లి వెంకటరమణ, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి కనకల కృష్ణ, వార్డు యువజన విభాగం అధ్యక్షులు కంటుబోతు తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పట్టుబడిన గంజాయి నిందితునితో పోలీసులు

పరారీలో ఉన్న గంజాయి నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-పెందుర్తి : పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో 2024 ఆగస్టులో నమోదైన గంజాయి కేసులో పరారీలో ఉన్న నిందితుడు దానియా అంతు (31)ను పెందుర్తి రైల్వే స్టేషన్ సమీపంలో పట్టుకొని అరెస్టుచేసినట్లు ఇన్‌స్పెక్టర్ కెవి సతీష్‌కుమార్ తెలిపారు. ఒడిశా రాష్ట్రం పడియా జిల్లా బాలకొరాపుట్‌కు చెందిన దానియా అంతును పోలీసులు విచారించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో తన పొలంలోని కొంత భాగంలో గంజాయి పండించి, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారికి విక్రయించేవాడినని అంగీకరించాడు. గత సంవత్సరం ఆగస్టులో తన వద్ద గంజాయి కొనుగోలు చేసిన వ్యక్తులు పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడి, తన వద్ద కొనుగోలు చేశామని వెల్లడించడంతో, భయపడి అప్పటి నుంచి పరారీలో ఉన్నానని తెలిపాడు. గతంలో డుంబ్రిగుడ పోలీస్ స్టేషన్‌లో తనపై గంజాయి కేసు నమోదై ఉన్నట్లు వెల్లడించాడు. నిందితుడిని పోలీసులు కోర్టులో హాజరుపరచగా 15 రోజుల రిమాండ్‌ను న్యాయమూర్తి విధించారు. అనంతరం నిందితుడిన్ని విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించారు.

హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి- ములగాడ : మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో భార్యపై అనుమానంతో కత్తితో శనివారం నాడు దాడి చేసిన భర్త దాడిబాబుపై మల్కాపురం పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. మహిళలపై దాడులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని మల్కాపురం సిఐ గోలగాని అప్పారావు హెచ్చరించారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : మండలంలో గల నీలకంఠాపురం గ్రామం వద్ద ఆదివారం తెల్లవారుజామున ఒక కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో విద్యుత్ స్తంభం విరిగిపడింది.ఎపి 31 ఆర్ఆర్ 6345నెంబరు గల కారు అనకాపల్లి నుండి బుచ్చయ్యపేట వస్తుండగా ప్రమాదానికి గురైంది. విద్యుత్ స్తంభాని ఢీకొనడంతో స్తంభం మధ్యలో విరిగింది. ప్రమాదంలో ఇద్దరికి స్వల్పంగా గాయాలయ్యాయి. దీనిపై పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు అందలేదు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి -చోడవరం : చోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని అడ్డూరు గ్రామం మజ్జి గౌరమ్మ దేవాలయం పిక్నిక్ స్పాట్ వద్ద ఆదివారం ఎస్సై బి.జోగారావు నేతృత్వంలో పోలీసులు దాడి నిర్వహించారు. జూదం ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ. 63,080 నగదు, పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సింహాచలంలో ఆర్జిత సేవలు రద్దు

ప్రజాశక్తి- వేపగుంట : సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 30 నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు శ్రీ తిరుమంగై యాళ్వార్ తిరు నక్షత్ర మహోత్సవం సందర్భంగా, భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, దేవస్థానంలో పలు ఆర్జిత సేవలు తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సహస్రం, స్వర్ణ పుష్ప/తులసీ అర్చనం, గరుడసేవ, నిత్య కళ్యాణం సేవలు అందుబాటులో ఉండవని, భక్తులు గమనించాలని కోరారు. మిగిలిన నిత్య పూజలు, దర్శన కార్యక్రమాలలో ఎటువంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. భక్తులందరూ ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సహకరించాలని కోరారు.

ఆగని ఆర్‌టిసి బస్సులు

- పరుగులు తీస్తున్న విద్యార్థులు, ప్రయాణికులు
- అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఫలితం శూన్యం

బస్సులు ఆపక నిరీక్షిస్తున్న విద్యార్థులు, ప్రయాణికులు

ప్రజాశక్తి- కొమ్మాది: నగరంలోని కీలకమైన కారు షెడ్, మధురవాడ, కొమ్మాది, మారికవలస జంక్షన్ల గుండా ప్రయాణించే ఆర్‌టిసి బస్సులు ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఈ ప్రాంతాల బస్టాపులలో బస్సులు ఆపకుండా వేగంగా వెళ్లిపోవడంతో ఉదయం వేళల్లో పనులకు, కళాశాలలకు వెళ్లే వందలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు బస్సు ఆపాలని చేతులు ఎత్తుతున్నా డ్రైవర్లు పట్టించుకోకుండా, ఏకంగా సిగ్నల్ దాటిన తర్వాత లేదా కొద్ది దూరం వెళ్లాక మాత్రమే వేగం తగ్గించడం లేదా ఆపడం చేస్తున్నారు. దీంతో బస్సు ఎక్కేందుకు ప్రయాణికులు, విద్యార్థులు పరుగులు తీస్తున్నారు. విద్యార్థులు వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బస్టాపులలో బస్సులు నిలపకపోతే ఎలా? అని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఆర్‌టిసి అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా ఫలితం కానరావడంలేదని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకుని, బస్టాపులలో తప్పనిసరిగా బస్సులు ఆపేలా డ్రైవర్లకు అధికారులు ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నారు.

ఎన్ఎస్ఎస్ క్యాంప్‌లో పాల్గొన్న 'ఆదర్శ్' ప్రతినిధులు, విద్యార్థులు

పచ్చదనంపై అవగాహన

ప్రజాశక్తి-పెందుర్తి: పచ్చదనం, పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని ఆదర్శ్ డిగ్రీ కాలేజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డిఎస్.ప్రదీప్ సూచించారు. చినముసిడివాడలో ఆదర్శ్ డిగ్రీ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ స్పెషల్ క్యాంపు 7వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా డిఎస్.ప్రదీప్ మాట్లాడుతూ, ఈ స్పెషల్ క్యాంపు ద్వారా ఒక్కొక్క విద్యార్థి ఒక్కో మొక్కను తెచ్చి నాటినట్లు తెలిపారు. ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో చాలా చురుకుగా పాల్గొన్న 50 విద్యార్థులను, ఎన్ఎస్ఎస్ పిఒ ప్రదీప్‌ను ఆదర్శ్ డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ టి.థియోఫిలస్, ఎన్.ఫ్లోరా అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్యానగర్ పార్క్ ప్రెసిడెంట్ సిఎన్.రావు, సెక్రటరీ సన్యాసిరావు, వేణు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌తో ప్రాణాలకు ప్రమాదం

పాలిథిన్ కవర్లు సేకరిస్తున్న చైతన్య మహిళా కళాశాల విద్యార్థినులు

ప్రజాశక్తి - గాజువాక : ప్లాస్టిక్‌తో మనిషి ప్రాణాలకు ప్రమాదమని స్టీల్ సిటీ విద్యాసంస్థల ఉపాధ్యక్షులు మంత్రి శంకర్ నారాయణ అన్నారు. చైతన్య మహిళా జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో భాగంగా రామచంద్రనగర్‌లో ఆదివారం ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ప్లాస్టిక్, పాలిథిన్ వల్ల వచ్చే నష్టాలను ఇంటింటికీ వెళ్లి విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా శంకర్‌నారాయణ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు ఏటా చేస్తున్నట్లు తెలిపారు. గతంలో అనేక మురికివాడల్లో శిబిరాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం సెక్రటరీ ఎం.శ్యామ్‌ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రాధ, ఎన్ఎస్ఎస్ పిఒ కుమారి, రమాదేవి, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఒక చోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు కరణం ధర్మశ్రీ తదితరులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని పాండ్రంగి పంచాయతీ పరిధి కొర్రపల్లి గ్రామంలో రాక్ రీస్టార్ట్‌లో ఆదివారం 1983-84లో చీడికాడ మండలం అప్పలరాజుపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుకున్న విద్యార్థులు కలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీతో కలిసి చదువుకున్న విద్యార్థులంతా కలుసుకొని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అప్పటి ఎన్ఎస్ ఉపాధ్యాయున్ని సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఆరేళ్లుగా కొనసాగిస్తున్నామని ధర్మశ్రీ తెలిపారు.

తీరంలో సందడి

ప్రజాశక్తి -భీమునిపట్నం : భీమిలి సాగర తీరం ఆదివారం సందర్శకులు, పర్యాటకులతో కిటకిట లాడింది. శ్రీకాకుళం, విజయనగరం తదితర ప్రాంతాల నుంచి ప్రైవేట్ జూనియర్, డిగ్రీ, ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఆయా పాఠశాలల బస్సుల్లో వచ్చారు. బీచ్‌లో ఉన్న పలు పార్కుల్లో వన భోజనాలు చేశారు. కొబ్బరి తోట పార్కులో కూడా వనభోజనాలు చేశారు.

'లక్కీ అమర్'లో 84 యూనిట్ల రక్తం సేకరణ

రక్తదాన శిబిరంలో పాల్గొన్న స్కూల్ అధినేత వాసుదేవరావు, అతిథులు

ప్రజాశక్తి- ములగాడ : పిలకవానిపాలెంలోని లక్కీ అమర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కరస్పాండెంట్ వాసుదేవరావు ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 84 యూనిట్ల రక్తం సేకరించారు. ఈ రక్తదాన శిబిరంలో ఆంధ్ర యూనివర్సిటీ, చైతన్య ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు, పలువురు మహిళలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వందే భారత్ బ్లడ్ సెంటర్ అధినేత వినోద్ బాబు మాట్లాడుతూ, రక్తం మనిషి ప్రాణానికి ఎంతో విలువైనదన్నారు. పాఠశాల స్థాయిలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులే వారి తల్లిదండ్రులను ప్రోత్సహించి రక్తదాన శిబిరానికి తీసుకొని రావటంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్కీ అమర్ స్కూల్ డైరెక్టర్ వాసుదేవరావు, జిప్స్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎయిమ్స్ అకాడమీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

'సన్‌రైజ్'లో ల్యాబ్ పరీక్షలపై 50 శాతం రాయితీ

ప్రజాశక్తి -గాజువాక : గాజువాకలోని సన్‌రైజ్ హాస్పిటల్ ఏర్పడి ఈ నెల 1వ తేదీకి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఉచిత ఒపిడితో పాటు, ల్యాబ్ పరీక్షలపై 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ టి.తిరుపతిరావు తెలిపారు. ఈ నెల 1 నుంచి 10వ తేదీ వరకు గాజువాక ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అగనంపూడిలోని సన్‌రైజ్ క్లినిక్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా అక్కడ కూడా ఈనెల 10వ తేదీ వరకు ఉచిత ఒపిడితో పాటు, ల్యాబ్ పరీక్షల్లో 50 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆ ప్రాంత ప్రజలు కూడా దీనిని వినియోగించుకోవాలని కోరారు.

కొలువుదీరిన బుద్ధుని విగ్రహం

గోవిందరాజులుకు సన్మానం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాంటింజెంట్ ఉద్యోగిగా ఉద్యోగ విరమణ పొందిన ఎం.గోవిందరాజులును కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేఖ, అధ్యాపకులు, సిబ్బంది ఆదివారం కళాశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సురేఖ మాట్లాడుతూ, గోవిందరావు నిజాయతీగా పని చేసి కళాశాల అభివృద్ధిలో భాగమయ్యారని ప్రశంసించారు. పూర్వ విద్యార్థులు సైతం గోవిందరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.విష్ణుమూర్తి, పూర్వ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోవిందరావు దంపతులను సన్మానిస్తున్న ప్రిన్సిపల్ సురేఖ తదితరులు

కొనసాగుతున్న వైసిపి సంతకాల సేకరణ

44వ వార్డు పరిధిలో సంతకాలు సేకరిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి- యంత్రాంగం

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యాన ఆదివారం పలుచోట్ల సంతకాల సేకరణ చేపట్టారు.

సీతమ్మధార : జివిఎంసి 44వ వార్డు పరిధి శ్రీనివాసనగర్‌లో వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి బాణాల తరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో 44వ వార్డు వైసిపి అధ్యక్షులు హబీబ్, బ్యాంకు శివ, మహాదాస్యం గోపి, బాధ శ్రీనివాస్, పిడుగు వెంకట్, కోల వెంకట్, తుంపాల ప్రసాద్, తాజ్, కోల సూర్యారావు, సంతోష్, శాంతి, గణేష్, కన్నప్పడు, బాధ గోవింద్ పాల్గొన్నారు.

తగరపువలస : జివిఎంసి 2వ వార్డు పరిధి చిల్లపేట, జీరుపేటలో వార్డు వైసిపి అధ్యక్షుడు చిల్ల భాస్కర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, అధికార ప్రతినిధి బింగీ హరికిరణ్ ఆధ్వర్యాన కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం విద్యార్థులకు చేస్తున్న అన్యాయాలను వివరిస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అక్కరమాని మంగరాజు, ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్, జీరు చిన్న రమణ, దల్లి అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి జిల్లా వాలంటీర్స్ విభాగం అధ్యక్షులు పీలా ప్రేమ్ కిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఆర్‌కె బీచ్ సమీపాన ఎయు కన్వెన్షన్ సెంటర్ వద్ద కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా వైసిపి జిల్లా అధ్యక్షులు కెకె.రాజు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు, మాజీ మంత్రి బాలరాజు హాజరయ్యారు. కెకె.రాజు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటువరం నిర్ణయం విద్యార్థుల పాలిట అశనిపాతమన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, నాయకులు సతీష్ వర్మ, పేర్ల విజయచందర్ పాల్గొన్నారు.

జమ్మి చెరువు పార్క్ ఆధునీకరణ పనులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నిధులు రూ.42.50 లక్షలతో 3వ వార్డు పరిధిలో ఉన్న జమ్మి చెరువు పబ్లిక్ పార్క్‌లో ఆధునీకరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. 'ఐ లవ్ భీమిలి', బుద్ధుని బొమ్మ, గుర్రం బొమ్మ ఏర్పాటు చేశారు. పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఆట, క్రీడా పరికరాలు ఏర్పాటు చేస్తున్నారు. పార్కు ప్రవేశం వద్ద ఇరువైపులా చెరో తాబేలు బొమ్మ ఏర్పాటు చేయనున్నారు. పిల్లలు ఆడుకునేందుకు, వారిలో ఆహ్లాదం నింపేందుకు వీలుగా అనేక పరికరాలు సమకూర్చనున్నారు.

పార్కు ఆధునీకరణలో ఏర్పాటు చేసిన గుర్రం

పెంచలయ్య హత్య కారకులను శిక్షించాలి

విశాఖలో నిరసన తెలుపుతున్న ప్రజానాట్యమండలి, డివైఎఫ్ఐ నేతలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రజానాట్య మండలి కళాకారుడు, డివైఎఫ్ఐ నాయకుడు కె.పెంచలయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రజానాట్య మండలి విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.చంటి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యుఎస్ఎన్.రాజు డిమాండ్ చేశారు. పెంచలయ్య హత్యను ఖండిస్తూ ఆదివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వాలు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం లేదన్నారు. యువత మద్యం, డ్రగ్స్ వంటి వ్యసనాల బారిన పడుతున్నారని తెలిపారు. నెల్లూరులో గంజాయి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా వివిధ కళారూపాలతో ప్రజలను చైతన్యపరుస్తున్న యువ కళాకారుడు పెంచలయ్యను నడిరోడ్డుపై దారుణంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హత్యకు కారకులైన గంజాయి ముఠాను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచలయ్య మృతి కళారంగానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి నాయకులు ఎన్వి.రమణ, సీతారత్నం, రాంబాబు, అరుణోదయ రామారావు, బాల నాగమ్మ, డివైఎఫ్ఐ నాయకులు గణేష్, శ్రావణ్, రవి, ప్రసాద్, శ్రీకాంత్, కుసుమ పాల్గొన్నారు.

అచ్యుతాపురం : సిపిఎం కార్యకర్త కె పెంచలయ్యను దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని పూడిమడక గ్రామంలో ఆదివారం సిపిఎం నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం అచ్యుతాపురం కన్వీనర్ ఆర్ రాము, పూడిమడక గ్రామ శాఖ కార్యదర్శి చేపల తాతయ్య మాట్లాడుతూ నెల్లూరు పట్టణంలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను నివారించాలని యువతను చైతన్య పరుస్తున్న సిపిఎం కార్యకర్త, ప్రజానాట్యమండలి కళాకారుడు కె పెంచలయ్య హత్యను ప్రజానీకం అందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా ఉండాలని పోలీసు యంత్రాంగంతో కలిసి చైతన్య పరుస్తున్న పెంచలయ్యను తన పిల్లల ముందే నరికి చంపడం అత్యంత దుర్మార్గమని ఖండించారు. దీనిపై కఠినంగా చర్యలు తీసుకొని గంజాయి మూకలకు బుద్ధి చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విచ్చలవిడి డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలను నివారించి యువతను ప్రజలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో చౌడుపల్లి ఎల్లయుడు, అంగ రవి పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో సిపిఎం నేతల నిరసన

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్న రాంకీ , కూటమి నేతలు

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేతతో పేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తోందని జన సేన నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకీ అన్నారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు ఆదివారం అనకాపల్లి పట్టణం 83వ వార్డులో ముగ్గురు లబ్ధిదారులకు రూ.లక్ష 41 వేల 700 సీఎం సహాయ నిధి చెక్కులను రాంకీ ఆయా వార్డుల కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి స్వయంగా అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని సహాయక కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారులు ముఖ్యమంత్రి, కొణతాల రామకృష్ణ, రాంకీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పట్టణం వివిధ వార్డుల కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రేమ సమాజానికి నిత్యావసరాలు

ప్రేమ సమాజంలో నిత్యావసర సరుకులు అందజేస్తున్న పీలా

ప్రజాశక్తి- కశింకోట : మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జన్మదిన వారోత్సవాలలో భాగంగా ప్రేమ సమాజానికి మూడు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులు ఆదివారం పంపిణీ చేశారు ముఖ్య అతిథిగా రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ పాల్గొని మూడు నెలలకు సరిపడే బియ్యం, పప్పులు, పంచదార, గోధుమపిండి, ఆయిలు ఇతర సరుకులతోపాటు పిల్లలకు బిస్కెట్లు చాక్లెట్లు పాలు, దుప్పట్లు అందజేశారు. ఈసందర్భంగా పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటమెరుగని నేత గంటాతో తనకున్న సాన్నిహిత్యాన్ని వివరించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి, ఎన్టిఆర్ హాస్పిటల్ డైరెక్టర్ ఉల్లింగల రమేష్ నైనంశెట్టి రమణారావు, మండల టిడిపి ఉపాధ్యక్షులు కలగ సోమేశ్వరరావు, జనసేన నాయకులు కలగట్ల సింహాద్రి, యువసేన నాయకులు జెర్రిపోతుల నూకినాయుడు, గొంతెన గంగాధర్ పాల్గొన్నారు.

వైసిపి ట్రేడ్ యూనియన్ సమావేశం

మలసాల రమణ రావును సత్కరిస్తున్న యూనియన్ నేతలు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి సత్యనారాయణ స్వామి కొండ వద్ద ఆదివారం వైసిపి ట్రేడ్ యూనియన్ కమిటీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పార్టీ అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ తండ్రి,విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణారావు, మాజీ ఎంపీ బీశెట్టి సత్యవతి, వైసిపి సీనియర్ నాయకులు విష్ణుమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పార్టీ ముఖ్య నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

టాలెంట్ టెస్ట్‌తో ఉద్యోగార్థులకు మేలు

ప్రజాశక్తి-. అనకాపల్లి : పోటీ పరీక్షలకు ముందు రిహార్సల్స్ వంటి టాలెంట్ టెస్టులు ఉద్యోగార్ధులకు ఉపయోగపడతాయని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులారిటీ కమిషన్ (ఇఆర్‌సిఎస్ఎపిసి) రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ అన్నారు. ఆదివారం గౌరీ గ్రంథాలయంలో రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు (ఆర్ఆర్బీ), ఎఎల్పీ (అసిస్టెంట్ లోకో పైలెట్) పోస్టులకు శ్రీధర్స్ సీసీఇ (కాలేజ్ ఫర్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్) ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.

ఈసందర్భంగా కాండ్రేగుల మాట్లాడుతూ, ఉద్యోగ సాధనలో అభ్యర్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి, పరీక్షల భయాన్ని పోగొట్టడానికి టాలెంట్ టెస్ట్ దోహదపడుతుందన్నారు. తద్వారా సమయపాలన, ఒత్తిడిలో నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని అభ్యర్థులు అంచనా వేయవచ్చన్నారు. ఈ టాలెంట్ టెస్ట్లో అర్హత సాధించిన అభ్యర్థులకు తదుపరి దశలో శ్రీధర్స్ సీసీఇ ఉచితంగా శిక్షణ, స్టడీ మెటీరియల్, స్టడీ హాలు, లాబ్ సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. టాలెంట్ టెస్ట్ పరీక్షా ఫలితాలు డిసెంబర్ 2న విడుదల అవుతాయన్నారు. ఉత్తమ ప్రతిభను ఎంపిక చేయడం లక్ష్యంగా పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం శ్రీధర్స్ సీసీఇ ఉచితంగా టాలెంట్ టెస్ట్లు నిర్వహించడం అభినందనీయమని కాండ్రేగుల వెంకటరమణ కొనియాడారు.. కార్యక్రమంలో శ్రీధర్స్ సీసీఇ సమన్వయకర్త కింగవ మనోజ్‌కుమార్, నర్సీపట్నం, యలమంచిలి, అచ్యుతాపురం, చోడవరం, అనకాపల్లి, ఇంకా జిల్లా నలుమూలల నుంచి అభ్యర్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీధర్స్ సీసీఇ సమన్వయకర్త కింగవ మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న అభ్యర్థులు

భక్తిశ్రద్ధలతో గీతాజయంతి

ప్రజాశక్తి- మునగపాక:మండలంలోని తోటాడ గ్రామంలో ఆదినారాయణస్వామి రాజయోగాశ్రమం ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గీతా జయంతిని ఓంకార పీఠ ప్రాంగణంలో మేనేజింగ్ ట్రస్టీ సూరిశెట్టి సుషుమ్న కుమార్ పర్యవేక్షణలో పిల్లలకు గీతా జయంతి విశిష్టతను తెలిపారు. తోటాడ, గవర్ల అనకాపల్లి, సిరసపల్లి, నారాయడుపాలెం విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

కలుసుకున్న పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి - వడ్డాది : బుచ్చెయ్యపేట, మండలం వడ్డాదిలో ఆదివారం కెడి జెడ్పి హైస్కూల్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. రోజంతా ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు .హైస్కూల్ అభివృద్ధికి, గ్రామంలో దేవాలయాల పునరుద్ధరణకు, విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు తీర్మానించారు.

పూర్వ విద్యార్థుల అసోసియేషన్ పేరిట సంఘం రిజిస్ట్రేషన్ చేయించి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని అసోసియేషన్ ప్రతినిధులు సుసర్ల హరి, కోవెల రవి, ఎస్వీ రమణ, ఎస్. భాస్కర రావు, ఎస్వేయూ కుమార్, వివి రావు తెలిపారు. ఇటీవల మృతి చెందిన సహచర విద్యార్థికి సంతాపంగా పూర్వ విద్యార్థులు మౌనం పాటించారు.

ఉల్లాసంగా గ్రామజ్యోతి యువత వనసమారాధన

ప్రజాశక్తి- యలమంచిలి టౌన్ : మండలంలోని షేకిల్లపాలెం గ్రామం శివారు చిన్నకొక్కిరాపల్లిలో, గ్రామ జ్యోతి యువత ఆధ్వర్యంలో ఆదివారం వనసమారాధన నిర్వహించారు.ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు, ఎన్ఆర్ఐ అవధానులు వేణు, హరిత వికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, విశ్రాంత ఉపాధ్యాయులు పి దాలినాయుడు, అబ్దుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిత వికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దాలినాయుడు మాస్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. జీవవైవిధ్యంలో భాగంగా పిచ్చుకల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఫౌండేషన్ చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు. ఎన్ఆర్ఐ వేణు మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. గ్రామ అభ్యున్నతిలో ప్రాథమిక పాఠశాలకు రూ.60వేలు, గ్రామ జ్యోతి యువత సేవా కార్యక్రమాలకు రూ.10వేలు, ఇంటర్మీడియట్ విద్యార్థి అకెళ్ల అశ్విన్‌కు రూ.పదివేలు ఆర్థికసాయం చెక్కులను కొక్కిరాపల్లి వార్డు కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ ద్వారా అందజేశారు. గ్రామ యువత అభివృద్ధికి తన వంతు సహాయాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. సమాజ హితం కోసం అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ ఎన్ఆర్ఐ వేణుతోపాటు హరిత వికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దాలినాయుడులను మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజులను సత్కరించారు. పిల్లలకు క్విజ్, డ్రాయింగ్, ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉపమాక శేషగిరి రావు, పూడ మూర్తి గారు, పొలరౌతు నాగేశ్వరరావు గారు, సానపతి నూకరాజు, కర్రి కొండలరావు, పొలరౌతు గణేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం చెక్కులను అందజేస్తున్న ఎన్ఆర్ఐ వేణు

సూర్యఘర్ రుణ మంజూరుకు కృషి

లబ్ధిదారులతో ఎమ్మెల్యే కొణతాల

ప్రజాశక్తి- కశింకోట : రాష్ట్రస్థాయి ఆదర్శగ్రామంగా ఎంపికైన బయ్యవరంలో ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం అమలుకు లబ్ధిదారులకు అవసరమైన బ్యాంకు రుణాలు మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు ఆదివారం గృహ వినియోగదారుల సదస్సు జరిగింది, సదస్సులో ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ ఆదర్శ గ్రామం బయ్యవరంలో ఇంటింటా సోలార్ విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేయాలన్న సంకల్పానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. డిఆర్డిఎ, ఎపిఇపిడిసిఎల్తో మాట్లాడి, సోలార్ యూనిట్లు కేటాయింపుతోపాటు లబ్దిదారులకు బ్యాంకు రుణాల మంజూరు కృషి చేస్తానన్నారు.ఈ మేరకు అధికారులు, కూటమి నాయకులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్డిఎ, ఎపిఇపిడిసిఎల్ అధికారులతోపాటు తహశీల్దార్, ఎంపిడిఓ, బ్యాంకర్లు, సోలార్ యూనిట్ వెండర్స్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ

బహుమతులు సాధించిన చోడవరం విద్యార్థులు

ప్రజాశక్తి -చోడవరం: చెన్నై లో జరిగిన జాతీయ స్థాయి బాలల చిత్రలేఖనం పోటీలలో, చోడవరం ప్రాంతానికి చెందిన చిన్నారులు బహుమతులు సాధించారు. ఇటీవల జరిగిన చెన్నై శ్రీదర్శిని కళాయికూడమ్ సంస్థ 21వ. వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్ ధర్మలింగం ఆధ్వర్యంలోపోటీలలో చోడవరం చిత్రకళా నిలయం ఎనిమిది మంది విద్యార్థులు మెడల్స్ సాధించారు. వారిలో మాడుగుల, జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన పుట్టా.రోహిత్, చోడవరం గర్ల్స్, బాయ్స్ హైస్కూల్ విద్యార్థులు బి.స్వజిత్, జి.వర్షిని, బి. జననీ గోల్డ్ మెడల్ సాధించారు. మరో నలుగురు సిల్వర్ మెడల్ సాధించారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను చిత్రకళ నిలయం నిర్వాహకులు బి సూర్యనారాయణ తోపాటు పలువురు ప్రముఖులు వారిని అభినందించారు.

మేదర వీధిలో షెడ్డు నిర్మాణం

ప్రజాశక్తి వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది మేదర వీధిలో శారదా నది ఒడ్డున భక్తుల సౌకర్యార్థం రూ.3 లక్షలతో షెడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తెలిపారు. ఆదివారం సంబంధిత ప్రదేశాన్ని స్థానిక కూటమి నేతలతో కలిసి పరిశీలించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు, తాను సంయుక్తంగా రూ.3లక్షలు తమ సొంత నిధులు వెచ్చించి షెడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే దిమ్మ నిర్మాణం పూర్తయిందన్నారు. శారదా నదిలో స్నానాలు చేసే వారు శివలింగం వద్ద దీపారాధనలు చేసుకునేందుకు వీలుగా దీనిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే రాజు సహకారంతో వడ్డాది గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని డెయిరీ డైరెక్టర్ సత్యనారాయణ తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మెంబర్ సిరిగిరి శెట్టి శ్రీరామ్మూర్తి, స్థానిక కూటమి నేతలు దొండా సన్యాసిరావు, గిరిబాబు, మాజీ ఉపసర్పంచ్ సయ్యపురెడ్డి శ్రీనివాసరావు, కుబిరెడ్డి వెంకటరావు, సింగంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్‌పై పునరాలోచించాలి

ప్రజాశక్తి- అచ్యుతాపురం: నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌లో అచ్యుతాపురం మండలాన్ని కలపడంపై ప్రభుత్వం పునరాలోచించాలని ప్రజాప్రతినిధులు అఖిలపక్ష పార్టీల ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అచ్యుతాపురం మండలానికి అతి సమీపంలో ఉన్న అనకాపల్లి డివిజన్ నుంచి విడదీసి నూతనంగా ఏర్పాటు చేస్తున్న నక్కపల్లిలో రెవెన్యూ డివిజన్లో కలపాలని ప్రతిపాదించడం ఇక్కడ ప్రజలను కష్టాలలోకి నెట్టడమేనని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం నుంచి 15 కిలోమీటర్లు దూరంలో ఉన్న అనకాపల్లిని కాదని, 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న నక్కపల్లి లో డివిజన్ ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. వృద్ధులు వికలాంగులు, రైతన్న లు మహిళలు నక్కపల్లి వెళ్లడం సమస్యగా మారుతుందని చెబుతున్నారు నక్కపల్లి డివిజన్లో అచ్యుతాపురం మండలాన్ని కలపడం ప్రభుత్వం విరమించుకోవాలని, అలాగే స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు స్పందించి ప్రజల అభిప్రాయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.

ప్రభుత్వ పథకాలను వివరించాలి

ప్రజాశక్తి- మునగపాక: స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దాడి శివ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోందని, దానిని గ్రామస్థాయిలో కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో డొక్కా నాగభూషణం, సూరిశెట్టి అప్పలనాయుడు, విల్లూరి నర్సింగరావు, ఆడారి లక్ష్మణరావు, వేగి ప్రకాష్, బెక్కలి పరశురాం , ఆడారి కన్నబాబు, దాడి భీమ నాయుడు, బిల లక్ష్మణరావు, సూరిశెట్టి నాగ దుర్గ నాయుడు పాల్గొన్నారు.

కాలువ నిర్మించారు.. మదుము మరిచారు

రాకపోకలకు హాస్టల్ విద్యార్థులు, రైతుల ఇక్కట్లు

మురుగు కాలువపై రాకపోకలకు వేసిన ప్లైవుడ్ పలక

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండల కేంద్రంలో జంగాల కాలనీ సమీపాన ఉన్న కాలేజీ బాలుర హాస్టల్‌కు వెళ్ళేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల మెయిన్ రోడ్ నుంచి జంగాల కాలనీ గుండా వసతి గృహానికి వెళ్లే మార్గంలో సిమెంట్ మురుగు కాలువను నిర్మించారు. అయితే కాలువపై మదుమునుగానీ, పైకప్పు సిమెంట్ పలకలుగానీ వెయ్యకపోవడంతో ప్రమాదం పొంచి ఉందని హాస్టల్ విద్యార్థులు, సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలువను దాటే క్రమంలో ఏమాత్రం జారినా, ఆదమరిచినా కాలువలో పడి గాయాలపాలయ్యే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ మార్గంలోనే విద్యార్థులు కాలేజీకి వచ్చి పోయేందుకు రాకపోకలు సాగిస్తుంటారు. అంతేకాక ఇదే మార్గంలో ఈ ప్రాంతీయులకు పొలాలకు రాకపోకలు సాగించడంతోపాటు పశువులను మేతకు, కల్లాలకు తీసుకెళుతుంటారు.

ఇటువంటి పరిస్థితుల్లో కొత్తగా నిర్మించిన కాలువపై సిమెంట్ పైపుతో మదుం ఏర్పాటు చేయడమో, లేకుంటే శాశ్వతప్రాతిపదికన సిమెంట్ పలకలు ఏర్పాటు చేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేయాల్సిన పరిస్థితుల్లో చిన్నపాటి ప్లైవుడ్ చెక్కను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని ఆవేదన చెందుతున్నారు. కాలువపై మదుము లేకపోవడంతో కల్లాలనించి మేతకు రోడ్డుకు రావడానికి కూడా పశువులకు ఇబ్బంది కలుగుతుందని స్థానికులు రైతులు వాపోతున్నారు. ఆ చెక్కపై తెలియని వ్యక్తులు సైకిల్ కానీ. మోటార్ బైక్ కానీ వెళితే, అది విరిగి కాలువలో పడే ప్రమాదం ఉందని అంటున్నారు. దీంతో కాలువకు ఇటువైపునే హాస్టల్ అధికారులు, ఇతర సిబ్బంది తమ వాహనాలను విడిచి, కాలినడకన కాలువ దాటి వెళుతున్నారు. ఇక రైతులైతే తమ పశువులను కూడాకాలువకు ఇటువైపే వదిలి వేళ్లే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా సంబంధిత యంత్రాంగంతోపాటు ప్రజాప్రతినిధులు స్పందించి, కొత్తగా నిర్మించిన మురుగుకాలువపై రాకపోకలకువీలుగా అవసరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు

రైతు బజార్ ఏర్పాటు చేయాలని దీక్ష

రిలే దీక్షలో ఆమ్ ఆద్మీ, ఐక్యవేదిక నేతలు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లిలో రైతు బజారు ఏర్పాటు చేయాలని కోరుతూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నెహ్రూ జంక్షన్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ రిలే నిరాహార దీక్షలకు ప్రజా సంఘాల ఐక్యవేదిక సంఘీభావం తెలియజేసింది. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొణతాల హరినాథ్ బాబు, ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బొట్టా చిన్ని యాదవ్ తదితరులు మాట్లాడుతూ రైతు బజారు లేక పడుతున్న ఇబ్బందులు, బాధలు పాలకులకు కనిపించవా అని ప్రశ్నించారు. ఇప్పటికే చాలామంది రైతులు నష్టం కారణంగా వ్యవసాయాన్ని మానేస్తున్నారని, రైతును కాపాడుకోకపోతే ఆహార భద్రత ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బజార్ లేక రోడ్లపైన ఫుట్‌పాత్‌లపైన తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవాల్సిన దుస్థితి రైతన్నలకు నెలకొందన్నారు. తక్షణమే స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి రైతు బజార్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నేతలు బొడ్డేడ అప్పారావు, ఆళ్ళ ప్రవీణ్ కుమార్,కొల్లి చిన్న అప్పారావు,బొడ్డు సోమరాజు,బొబ్బిలి గోవిందరాజు, ముగడ అప్పారావు, చింత లక్ష్మణరావు,ఆమ్ ఆద్మీ పార్టీ చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ వేగి మహాలక్ష్మి నాయుడు,కార్యవర్గ సభ్యులు అడ్డబోయిన నారాయణరావు పాల్గొన్నారు.

అరకొరగానే హౌసింగ్ సర్వే

గడువు ముగియడంతో ఆశావహుల ఆందోళన

పడిగాపులు పడుతున్న ఆశావహులు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో ఇళ్ల మంజూరు దరఖాస్తుకు తుది గడువు ఆదివారంతో ముగిసింది. అయితే నేటికీ పూర్తిస్థాయిలో ఎంపిక పూర్తి కాలేదు. ఒకవైపు సిబ్బంది కొరత, సమయ భావంతో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లబ్దిదారుల ఎంపిక సర్వే ఎవరు చేపట్టాలో అర్థం కాక, హౌసింగ్ సచివాలయ సిబ్బంది మధ్య అగాధం ఏర్పడింది. ఈనెల 25వ తేదీ వరకు సర్వే అధికారులను గ్రామస్థాయిలో నియామకం చేపట్టకపోవడంతో సర్వే హడావిడిగా మొదలైంది. గ్రామాల్లో వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులకు సర్వే బాధ్యతలు అప్పగించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలోనూ, నేడు అధికారంలోకి వచ్చిన కూటమి పాలనలోనూ గడచిన నాలుగేళ్లలో ఇంటి నిర్మాణాలకు అనుమతులు అరకొరగా ఇవ్వడంతో మండలంలో లబ్దిదారులు ఎక్కువగా ఉన్నారు. ఒకవైపు సమయం తక్కువగా ఉండటం, సిబ్బందికి పూర్తిస్థాయిలో విధులు కేటాయించకపోవడం, కేటాయించిన సిబ్బంది విధులకు హాజరు కాకపోవడం, తదితర కారణాలతో సర్వే అరకొరగానే ముగిసింది. పలు గ్రామాల్లో ఒకే ఉద్యోగికి రెండు గ్రామాల్లో సర్వే బాధ్యతలు అప్పగించడంతో ఎక్కడా సర్వే పూర్తి కాలేదు. గంటల తరబడి సిబ్బంది పడిగాపులు కాసారు. అధికారుల మధ్య సమన్వయలోపంతో అనేక మంది లబ్దిదారులు ఇల్లుమంజూరు అవకాశాన్ని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మెగా జాబ్‌మేళాలో 315 మందికి ఉద్యోగాలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుందరపు

ప్రజాశక్తి- యలమంచిలి టౌన్ : పట్టణంలోని గురజాడ అప్పారావు డిగ్రీ కళాశాలలో ఆదివారం మెగా జాబ్ మేళాను స్థానిక ఎమ్మెల్యే సుందర విజయకుమార్ ప్రారంభించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువత మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. మేళాలో 18 కంపెనీ ప్రతినిధులు హాజరై 315 నిరుద్యోగుల నుంచి బయోడేటాలు స్వీకరించి ఇంటర్వ్యూలు చేయగా , మొత్తంగా 151 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. జాబ్‌మేళాలకు హాజరైన అభ్యర్థులకు భోజన సదుపాయాన్ని నిర్వాహకులు కల్పించారు. ఎంపిడిఒ కొండలరావు, సిఐ ధనుంజయరావు, బొడ్డపు శ్రీనివాసరావు, కర్రి జాన్సీ, అన్నం బాబ్జి, లోవరాజు, శ్రీను మాస్టర్, కోటారు నరేష్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

-ఎఐఎం వ్యవస్థాపకులు సునీల్ కుమార్

ప్రజాశక్తి- చోడవరం : అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని అంబేద్కర్ ఇండియన్ మిషన్ వ్యవస్థాపకులు, ఐపిఎస్ అధికారి పివి సునీల్ కుమార్ పిలుపునిచ్చారు ఆదివారం మండలంలోని గాంధీ గ్రామపంచాయతీ సిటిజన్ కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో దళితులకు కల్పించిన హక్కులతో నేడు దళితుల గుండెల్లో అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో పాలేటి పెంటారావు రవి సిద్దార్థ డాక్టర్ వి రమేష్ ఎన్ దేముడు, రావాడ సూరిబాబు, వార్డు సభ్యుడు పొన్నూరు శ్రీను, ఒ.త్రినాథ్, గోపి పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : పిఎసిఎస్‌ల అభివృద్ధికి కృషి చేసి రైతులకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ పీలా గోవింద సత్యనారాయణ సూచించారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో ఇటీవల నియమితులైన గౌరీ పిఎసిఎస్, అనకాపల్లి మండలం సిహెచ్ఎన్ అగ్రహారం పిఎసిఎస్ పాలకవర్గం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు.

త్వరలో జరగబోయే పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి పీలాను ఆహ్వానించారు.ఈ సందర్భంగా గౌరీ పిఎసిఎస్ ఛైర్మన్ కర్రిమహాలక్ష్మి నాయుడు, అగ్రహారం పిఎసిఎస్ ఛైర్మన్ బంటు రవి, డైరెక్టర్లు కాండ్రేగుల చిన్నా, యల్లపు శ్రీనివాసరావు మరియు గణిరెడ్డి రాజు, జెర్రిపోతుల రమణ తదితరులు పీలాకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చదరం నాగేశ్వరరావు. జనసేన శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాశక్తి- దేవరాపల్లి : గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ మారేపల్లి గ్రామ శాఖ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా కిల్లి గోవింద .కార్యనిర్వాహక కార్యదర్శిగా నెక్కర్తి శ్రీనివాసరావు, గామ పార్టీ కార్యదర్శులుగా పెనగంటి అప్పారావు, కిల్లి సన్యాసినాయుడు, కోశాధికారిగాగొంగలి పెంటయ్యను కోశాధికారిగా ఎంపిక చేశారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ప్రజల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులను, తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ప్రతి గడపకూ తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పార్టీని గ్రామ స్థాయిలో పటిష్టం చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తా మన్నారు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి నాయకత్వాన్ని బలపరుస్తూ నినాదాలు చేశారు.

రైతుల్లో తుపాను గుబులు

ప్రజాశక్తి-నక్కపల్లి:రైతుల్లో తుపాను గుబులు రేకెత్తిస్తుంది. దిత్వా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో అన్నదాత ఆందోళనతో కొట్టుమిట్టాడు తున్నారు. చివరి గింజలు చేతికందే సమయంలో తుఫాను గండం రైతులకు కునుకు లేకుండా చేస్తుంది.

మండలంలో ఈ ఏడాది వరి సాగు విస్తారంగా పండింది.మండలంలో అన్ని గ్రామాల్లోనూ రైతులు వరి సాగు చేసారు. మునుపెన్నడూ లేని విధంగా 5800 ఎకరాల్లో రైతులు వరి నాట్లు వేసారు. వరి కోత దశకు చేరుకోవడంతో 10,15 రోజుల్లో రైతులు వరి కోతలు ప్రారంభిస్తారు. ఈ సమయంలో వర్షం కురిస్తే అన్నదాత కు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఆదివారం రాత్రి చినుకులు ప్రారంభం అయ్యాయి. దీంతో, అన్నదాతకు చినుకు భయం పట్టుకుంది. కోత దశకు చేరుకున్న వరి చేతికి అందుతుందో లేదో అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధిక పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టి రైతులు వరి పంటను పండించారు. పలువురు రైతులు అప్పులు చేసి మరి పెట్టుబడులు పెట్టారు. ఈ ఏడాది వరి సాగు ఆశాజనకంగా ఉంది. అధికంగా పెట్టుబడులు పెట్టినప్పటికీ వరి బాగా దిగుబడి వచ్చే అవకాశం ఉండడంతో రైతులు ఇప్పటివరకు ఆనందంగానే ఉన్నారు. తుఫాన్ ప్రభావం అంతగా లేకపోతే రైతు గుండెకు ఊపిరి పోసినట్లు అవుతుంది. తుఫాను ప్రభావంతో భారీ వర్షం కురిసినట్లయితే వరి పంట పూర్తిగా దెబ్బతింటుంది. దీంతో అన్నదాతకు తీవ్ర నష్టం జరగడంతో, అప్పుల ఊబిలో రైతులు కూరుకిపోతారు. తుఫాన్ ప్రభావంతో వర్షం, ఈదురుగాలులకు వరి పంట దెబ్బతినకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

బుచ్చయ్యపేట:దిత్వా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుండి వాతావరణం చల్లగా, మబ్బులతో కస్త చల్లబడడంతో వరి రైతులలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఒకవైపు వరి పంట కోతలకు సిద్ధంగా ఉంది. పలు గ్రామాల్లో రైతులు అడపా తడపా వరి పంట ను కోసి పొలాల్లో విడిచిపెట్టారు. అరుగాలం పండించిన పంట చేతికందే సమయంలో తుఫానుతో తీవ్ర ఆందోళనలో ఉన్నారు. మండలంలో వడ్డాది, చిన్నప్పన్నపాలెం, దిబ్బిడి బుచ్చయ్యపేట, కందిపూడి తదితర గ్రామాల్లో వరి పంట ఏపుగా పండి కోతలకు సిద్ధంగా ఉంది.

స్థానికులతో మాట్లాడుతున్న ఎస్ఐ

క్రీడా మైదానం ప్రారంభం

ప్రజాశక్తి-నాతవరం:మండల కేంద్రంలో ఎస్సై తారకేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ మైత్రి క్రీడా మైదానం పేరుతో క్రీడా పోటీలను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ప్రత్యేకంగా గ్రౌండ్‌ను ప్రారంభించారు. క్రీడలతో యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యవంతమైన జీవన విధానం పెంపొందుతుందని ఎస్సై తారకేశ్వరరావు పేర్కొన్నారు. పోలీస్-ప్రజల మధ్య మైత్రి బంధం బలోపేతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శెట్టి లోవ, గోపి, పినిరెడ్డి శ్రీను, ఇటంశెట్టి బాబి, నాతవరం గ్రామ యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న వెంకట అప్పారావు, సర్పంచ్ దంపతులు

కనకదుర్గమ్మ ఆలయ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-వడ్డాది:బుచ్చయ్యపేట మండలం మంగళాపురం గ్రామంలో కనకదుర్గమ్మ ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించారు. సర్పంచ్ వెంకట్ అమ్మవారి ఆలయానికి 3 సెంట్ల స్థలాన్ని సొంతంగా కేటాయించారు. గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు సహకారంతో గుడి నిర్మాణ పనులు ప్రారంభించామని సర్పంచ్ తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి సహకరించిన అల్లంకి వెంకట అప్పారావు, ఉమాదేవి దంపతులకు ధన్యవాదములు తెలుపుతున్నట్లు సర్పంచ్ వెంకట్ తెలిపారు. వీలైనంత త్వరగా గుడి నిర్మాణం ప్రజల సహకారంతో పూర్తి చేస్తామన్నారు. గ్రామంలో భవాని మాలలు వేసే భక్తులకు, దసరా సమయంలో అమ్మవారికి మొక్కుకునే భక్తులకు ఇక ఇబ్బందులు లేకుండా వీలైంత త్వరగా అమ్మవారి ఆలయాన్ని పూర్తి చేస్తామని సర్పంచ్ తెలిపారు.

అన్ని రంగాల్లోనూ మోడీ ప్రభుత్వం విఫలం

- ఏఐసిసి అబ్జర్వర్ సునీల్ కొండాజీ ఆహిరే

మాట్లాడుతున్న సునీల్ కొండాజీ ఆహిరే

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్:దేశంలో మోడీ ప్రభుత్వం అన్ని రంగాలలో పూర్తిగా విఫలం చెందిందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఏఐసిసి అబ్జర్వర్ సునీల్ కొండాజీ ఆహిరే అన్నారు. జగదాంబ దరి కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏఐసిసి గౌరవ అధ్యక్షురాలు సోనియా గాంధీ, పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ నేతృతంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాల్ని చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాలు, అన్ని జిల్లాలు, అలాగే మండల,గ్రామస్థాయిలో పార్టీ నియమించిన పరిశీలకులు పర్యటించి కార్యకర్తలు, నాయకులతో ప్రత్యేక సమావేశాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.పార్టీ కార్యకర్తల అభీష్టం మేరకు గుర్తించి డిసిసి అధ్యక్ష పదవులను ఇవ్వడం జరుగుతుందన్నారు.జాతీయస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి పోరాట కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. సామాన్యుల కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను చేపట్టిందని తెలిపారు.

పిసిసి అబ్జర్వర్ అమర్ జహ బేగ్ మాట్లాడుతూ, పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా అందర్నీ కలుపుకొని ముందుకు వెళమన్నారు. కేంద్ర మాజీ మంత్రి, ఏఐసిసి ఉపాధ్యక్షులు జె.డి శీలం మాట్లాడుతూ, విభజన చట్టం ప్రకారం ఏపికి ప్రత్యేక హోదా ఇవ్వాలన్నారు. తిరుమల సాక్షిగా నరేంద్ర మోడీ ఏపికి ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చారని, 12 సంవత్సరాలు గడిచినప్పటికీ ప్రత్యేక హోదా ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగంలో ఉన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపించారు. ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చామని చెప్పి ఇచ్చిన రూ.1400 కోట్లు ఉక్కు కర్మాగారం అప్పులకు,జిఎస్టీకి జమ చేశారని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తో పాటు, మరో నాలుగు రాష్ట్రాలలో ప్రభుత్వ రంగంలో ఉన్న స్టీల్ ప్లాంట్ లను ప్రైవేటీకరణ చేస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఏపిలో మినహ మిగిలిన నాలుగు రాష్ట్రాలలో అక్కడి అన్ని పార్టీలు ఏకమై ప్రైవేటీకరణను వ్యతిరేకించాయని, దీంతో కేంద్రం దిగివచ్చి అక్కడ ప్రైవేటీకరణ రద్దు చేస్తుందన్నారు. ఏపిలో మాత్రం అధికార టిడిపి కూటమి, ప్రధాన ప్రతిపక్షం వైసిపి ఐక్యంగా కేంద్రంపై పోరాటం చేయని కారణంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలను ముమ్మరం చేశారని ఆరోపించారు. ఈ సమావేశంలో, సృజన సంఘటన అభియాన్, పిసిసి పరిశీలకులు మార్టిన్ లూథర్, పిసిసి అధికార ప్రతినిధి అమర్ జహా బాయి మహమ్మద్, నాయకులు జమ్ము ఆదినారాయణ, వేగి వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ సమన్వయకర్త అడ్డాల వెంకట వర్మ రాజు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు,ప్రియాంక దండి పాల్గొన్నారు.

ర్యాలీ చేపడుతున్న వైద్య సిబ్బంది

ఎయిడ్స్ దినోత్సవ క్యాండిల్ ర్యాలీ

ప్రజాశక్తి -పాడేరు: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎయిడ్స్, హెచ్.ఐ.వి, లెప్రసి అధికారి యం.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మౌనం పాటిం చారు. ఈ కార్యక్రమంలో డి.యం.డి.ఓ. ఎస్ చిరంజీవి, క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ కి రామచందర్, ఆరోగ్య విస్తరణ అధికారులు గుల్లేలి సింహాద్రి, కె సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రాజాబాబు, సతీష్

ప్రజాశక్తి -నక్కపల్లి:2025-26 సంవత్సరానికి గానూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్)సంఘం నక్కపల్లి మండలం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం ఎన్నికైంది. ఎన్నికల పరిశీలకులుగా అనకాపల్లి జిల్లా గౌరవాధ్యక్షులు పి.వెంకట్రావు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నికలు మండల కేంద్రంలో ఏకగ్రీవంగా జరిగాయి. యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా గారా రాజాబాబు, ప్రధాన కార్యదర్శిగా కళింగ సతీష్, గౌరవ అధ్యక్షులుగా డి.ఆర్.కె. శాస్త్రి, సహాధ్యక్షులుగా ఆర్.చిరంజీవి, మహిళా సహాధ్యక్షులుగా ప్రశాంతి , ఆర్థిక కార్యదర్శిగా పి. దుర్గా ప్రసాద్, కార్యదర్శులుగా బి.నాగమణి, పివిఎన్ఎం రాజేష్ , కె.గోవింద్, ప్రవీణ్ కుమార్, రాంబాబు,సాయి సరోజ, మోహన్, పద్మావతి, వెంకటేశ్వరరావు, అజయ్ కుమార్, జిల్లా కౌన్సిలర్లుగా పి.వెంకట్రావు, ఎమ్.సత్యన్నారాయణ, సత్యన్నారాయణ మూర్తి, జయనాయక్, జాకీర్ అలీ, నానాజీ, కిశోర్ శ్రీకాంత్, దేవానంద్ రాజును ఎన్నుకున్నారు. ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా పి.శ్రీకాంత్, సభ్యులుగా సాంబశివ, బ్రహ్మాజీ, అప్పారావు, సత్యన్నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన కమిటీ చే జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రావు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ, యు.టి.ఎఫ్. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీని మండల ఉపాధ్యాయులు అభినందించారు.

రాజాబాబు

కళింగ సతీష్

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రావు

గురజాడకు ఘన నివాళి

ఎస్.రాయవరంలో గురజాడకు నివాళి అర్పిస్తున్న సభ్యులు

ప్రజాశక్తి-యస్.రాయవరం:మహాకవి గురజాడ జన్మస్థలమైన సర్వసిద్ధి రాయవరంలో ఘనంగా వర్ధంతిని నిర్వహించారు. గురజాడ ఫౌండేషన్ సభ్యులు రాయవరంలో గురజాడ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గురజాడ జన్మస్థలమైన రాయవరంలో మనం జన్మించడం ఆనందదాయకమని గురజాడ ఫౌండేషన్ అధ్యక్షులు కర్రి వెంకటేశ్వరరావు మాస్టారు అన్నారు. గురజాడ కన్యాశుల్కం వంటి రచనల ద్వారా సమాజంలో పెను మార్పులు తీసుకువచ్చేందుకు దోహదం చేశారన్నారు. ఆయన రచనలు నేటి సమాజంలో కూడా అవి ఉపయోగకరంగా ఉండడం ఇందుకు తార్కానమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ వెంకటలక్ష్మి, జడ్పిటిసి కాకర దేవి, వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, సామాజిక కార్యకర్త సోమిరెడ్డి రాజు, కొణతాల శ్రీనివాసరావు, బత్తుల వాసు పాల్గొన్నారు.

గాజువాకలో...

నర్సీపట్నం రూరల్:స్థానిక ఎస్టి బాలికల హాస్టల్ 2లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యాన గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.గౌరీ మాట్లాడుతూ, విద్యార్థినిలు, మహిళలపై జరిగే దురాచారాలకు వ్యతిరేకంగా గురుజాడ రచనలు ఎంతో ప్రాముఖ్యత చెందాయన్నారు. ఈ సందర్భంగా పలు దేశభక్తి గీతాలను విద్యార్థులకు నేర్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

కశింకోట : సంఘసంస్కర్త గురజాడ వెంకట అప్పారావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఐద్వా నేతలు ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డిడి వరలక్ష్మి, కమిటీ సభ్యురాలు ఎం తారక పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో టి నూకరత్నం, కె.లక్ష్మి, లావణ్య, కె అప్పలనరస, వై పూర్ణ, అరుణ, సిద్దు,గుణ, దక్షిత్, రేవంత్ పాల్గొన్నారు.

పరవాడ : తెలుగు భాష, సాంఘిక విలువలకు చిరస్థాయి గుర్తింపునిచ్చిన మహాకవి గురజాడ అప్పారావు వర్ధంతిని పరవాడ టిడ్కో కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాడ చిత్రపటానికి నివాళులర్పించిన ఐద్వా నేతలు మాట్లాడుతూ అభ్యుదయ కవి, సాంఘిక సంస్కర్తగా తెలుగు చరిత్రలో వెలుగొందిన గురజాడ అప్పారావు, సామాజిక చెడు సంప్రదాయాల నిర్మూలనకు తన కలాన్ని ఆయుధంగా మార్చి, నాటక రూపంలో ప్రజలలో చైతన్యం నింపిన మహనీయుడని కొనియాడారు. గురుజాడ రచించిన కన్యాశుల్కం నాటకం స్త్రీ సమానత్వానికి శాశ్వతమైన గొంతుకగా నిలిచిందన్నారు. ప్రజల్లో దేశభక్తి జ్వాల రగల్చిన 'దేశమును ప్రేమించుమన్నా" గీతం చిరస్థాయిగా నిలిచిందన్నారు. సాంఘిక సమానత్వ నిర్మాణంలో గురజాడ చూపిన మార్గం నేటికీ పాఠమని, ఆయన అడుగుజాడల్లో నడద్దామనిఐద్వా నాయకులు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఐద్వా అనకాపల్లి జిల్లా జాయింట్ సెక్రటరీలు తుంపాల అన్నపూర్ణ, మన్యాల బంగారమ్మ, సీత, అబద్ధం, సీతమ్మ, వరలక్ష్మి, పంతులమ్మ, మంగమ్మ, కే.లక్ష్మి, రమణమ్మ, కనకమహాలక్ష్మి, గోపాలరావు, ప్రకాశం, వరాలమ్మ, బేగం, లక్ష్మి, మురళీకష్ణ, వనజ, నాయుడు, సింహాచలం, సరోజినీ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో...

పరవాడలో...

గాజువాక : షీలానగర్‌లో ఐద్వా జిల్లా కార్యదర్శి వై.సత్యవతి ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గురజాడ సంస్కరణలకు గతం కన్నా నేడు ప్రాధాన్యత పెరిగిందని సత్యవతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ మల్లిక, సునీత, పుష్ప, మానస, జి.మణి, గీత, ఆకాంక్ష, పి.మణి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపిడిఓ

స్వామిత్వ పనులపై ఆరా

ప్రజాశక్తి-యస్.రాయవరం: మండలంలోని పలు గ్రామాలలో స్వామిత్వ పనులను పరిశీలించినట్లు డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ తెలిపారు. ఆదివారం భీమవరం, పెదగుమ్ములూరు, కొరుప్రోలు, పెదగుమ్ములూరు గ్రామ పంచాయతీలలో జరుగుతున్న స్వామిత్వ పనులను డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ పరిశీలించారు. పంచాయతీలలో ప్రతీ ఇంటి కొలతలను శాస్త్రీయ పద్ధతులతో కొలిచి వాటికి ప్రాపర్టీ కార్డులను సంబంధిత గృహ యజమానులకు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వీటిని రూపొందించడం జరుగుతుందని డిప్యూటీ ఎంపిడిఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగమణి, నాగప్రభు, సర్వేయర్లు శ్రీనివాసరావు, మౌనిక, స్వరూప పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన లబ్ధిదారులు

స్థలాలు, ఇళ్లకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి మాడుగుల:మాడుగుల మండలంలో పీఎం ఆవాస్ యోజన, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ఇళ్లు, ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 30వ తేదీతో గడువు ముగియడంతో పలువురు సచివాలయాల వద్ద ఆదివారం దరఖాస్తులు అందజేశారు. మాడుగులలో కూటమి నాయకులు పుప్పాల లక్ష్మీనారాయణ, అనకాపల్లి జిల్లా జనసేన సమన్వయకర్త రొబ్బా మహేష్‌లు ప్రజలు నుండి సచివాలయ సిబ్బందికి దరఖాస్తులు అంద జేయించారు.

కనకమహాలక్ష్మి దేవస్థానంలో ఆన్‌లైన్ సేవలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు, దేవదాయ శాఖ కమిషనర్ సూచనలను అనుసరించి బురుజుపేటలో ప్రసిద్ధి చెందిన కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థము దేవస్థానంలో దర్శనములు, అభిషేకములు, సేవలు బుకింగులు, ప్రసాదముల టోకెన్ల విక్రయములు ఆన్ లైన్ ద్వారా అందుబాటులో ఉంచామని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కె.శోభారాణి మీడియాకు తెలిపారు. ఆన్ లైన్ టిక్కెట్లను www. aptemples. ap.gov.in, whatsapp నెంబరు 9552300009 ద్వారా బుక్ చేసుకొనవచ్చు అన్నారు. భక్తులు వివిధ సేవల రుసుములను, అన్నదానం, శాశ్వత పూజలు, విరాళములను క్రెడిట్, డెబిట్ కార్డు, గూగుల్ పే, ఫోన్ పే, భారత్ పే (యుపిఐ) ద్వారా చెల్లించ వచ్చునని తెలిపారు. భక్తులు ఈ సౌకర్యములను సద్వినియోగము చేసుకోనవలసినదిగా కోరారు.

హాస్టల్ విద్యార్థులకు వితరణ

ప్రజాశక్తి-పాడేరు:మండలంలోని వంతాడపల్లిలో విజ్ఞాన భారతి హైస్కూల్ హాస్టల్‌లో ఆదివారం వి డి వి చారిటబుల్ ట్రస్ట్ (విశాఖపట్నం) ఆధ్వర్యాన పిల్లలకు అల్పాహారం, భోజనం వసతి కల్పించారు. విద్యార్థులు ఆడుకునేందుకు సుమారు 5వేల రూపాయల విలువైన క్రీడా సామాగ్రిని కూడా పంపిణీ చేశారు. పిల్లల భోజనం చేయడానికి కంచాలు, స్టీల్ గ్లాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వంటాడపల్లి మాజీ సర్పంచ్ బాలరాజు, ఎంపీపీ నాగరాజు, వార్డెన్ ఆచారి పాల్గొన్నారు

చాపరాయిలో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి-దుంబ్రిగుడ:పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతంలో ఆదివారం పర్యాటకులు పోటెత్తారు. పర్యాటకుల తాకిడితో జలపాతం కిటకిటలాడింది. అధిక సంఖ్యలో పర్యాటకులు తరలి రావడంతో సుమారు కిలోమీటరు మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. చాపరాయి జలపాతంలో సరదాగా స్నానాలు చేసి, థింసా నృత్యాలు ప్రదర్శిస్తూ ఆనందంగా గడిపారు. జలపాతంలోని ఉద్యానవనంలో ఫోటోలు తీయించుకుంటూ సందడి చేశారు. రోడ్డుకిరు వైపులానున్న వలిసే పూల తోటలు, పొద్దు తిరుగుడు పూల తోటల్లో కూడా పోటోలు తీసుకుంటూ సరదాగా గడిపారు. చెట్ల నీడల్లో పర్యాటకులు వంటకాలు చేసుకుని వనభోజనాలు చేసి కుటుంబ సమేతంగా ఆటపాటలతో డ్యాన్స్‌లు చేస్తూ ఆనందంగా గడిపారు. ఆంజోడ సిల్క్ పారంలోని అరకు పినరీకి పర్యాటకులు తరలివచ్చి అక్కడి వ్యూ పాయింట్ వద్ద సందడి చేశారు.

స్నానాలు చేస్తున్న పర్యాటకులు

విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెనూ

విద్యార్థులతో మాట్లాడుతున్న పరిమళ

ప్రజాశక్తి -హుకుంపేట:స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఇంగ్లీష్ మీడియం బాలికల పాఠశాల 1 ను గిరిజన సంక్షేమ వసతి గృహాల జిల్లా డిప్యూటీ డైరెక్టర్ (డిడి) పరిమళ శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న వసతి, భోజనం, విద్యా ప్రమాణాలు, పరిశుభ్రత తదితర అంశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సాయంత్రం భోజనం (డిన్నర్) తయారీ విధానం, స్టడీ అవర్ నిర్వహణ, క్లీనింగ్, రికార్డులు, స్టాక్ రూమ్, నైట్ ఆల్ టీ విధులు తదితరాలను పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించి వారి చదువుపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా డిడి పరిమళ మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మెనూ ప్రకారం భోజనం తప్పనిసరిగా సక్రమంగా అమలవ్వాలన్నారు. పరిశుభ్రమైన, పోషక విలువలున్న ఆహారం మాత్రమే అందించాలన్నారు. పదో తరగతి విద్యార్థులు ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. వర్కర్లు విధులను బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మీనాకుమారి, వార్డెన్ జ్యోతి కుమారి పాల్గొన్నారు.

ఘటాలను ఊరేగిస్తున్న భక్తులు

మోదకొండమ్మ ఘటాల ఊరేగింపు

ప్రజాశక్తి -మాడుగుల:మాడుగుల మోద కొండమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు పర్యవేక్షణలో మోదకొండమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు, అభిషేకాలను నిర్వహించారు. అనంతరం వివిధ ప్రాంతాకుల చెందిన భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకొని మొక్కులు, ముడుపులు చెల్లించుకున్నారు. మాడుగుల గ్రామానికి చెందిన పంచాడ అమ్మ తల్లి నాయుడు కుటుంబ సభ్యులు పలువురు భక్తులు ఘటాలను ఊరేగించారు.

తాగు నీటి పథకం ప్రారంభం

ప్రజాశక్తి -దుంబ్రిగుడ:మండలంలో గసభ పంచాయతీ గరిడేలులో గ్రావిటీ ద్వారా నిర్మించిన తాగు నీటి పథకాన్ని సిపిఎం సర్పంచ్ పి.సునీత చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ 4లక్షల యాభై వేలు కేటాయించి నిర్మాణం చేసినట్లు చెప్పారు. పైపులైన్లు, వాటర్ ట్యాంక్, కుళాయిలు నిర్మాణం చేశామని చెప్పారు. తాగు నీరు లేక ఎంతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని పరిశీలించి నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.